





# కరపత్రం

SINCE 2014

సోమవారం ఏప్రిల్ 6, 2026 | సంపుటి : 2 | సంచిక : 175 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4





## క్రీడల్లో తెలంగాణను దేశానికే

# ఆదర్శంగా నిలుపుతాం

- రేవంత్ రెడ్డి క్రీడల్లో తెలంగాణను ఆదర్శంగా నిలపాలని లక్ష్యం
- గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు ఫుట్‌బాల్ ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు
- 34 పోలీసు విభాగాలు టోర్నీలో పాల్గొన్నట్లు వెల్లడింపు
- స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు నిర్ణయం
- క్రీడాకారులకు ప్రోత్సాహం (నిఖత్ జరీన్, సిరాజ్‌కు బహుమతులు)
- యువతలో డ్రగ్స్‌పై ఆందోళన వ్యక్తం
- హైదరాబాద్‌లో డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై పోలీసుల చర్యలు మెచ్చుకున్నారు

హైదరాబాద్:
జాతీయ స్థాయిలో పోలీసులకు పోటీలు నిర్వహించడం సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొన్నాయన్నారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని చెప్పారు. పోలీసు స్పైగా బీఎన్ మల్లిక్ దేశానికి గొప్ప సేవలు అందించారని తెలిపారు.
"ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాలకంటే వెనుకబడి ఉన్నాం. దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవు. సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించాం. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నాం. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేశాం. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించాం. క్రికెటర్ సిరాజ్‌కు రూ.కోటి, ఇంటి స్థలం ఇచ్చి సత్కరించాం.. డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరం. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ పెరిగింది. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో ముందున్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయారు

# బెంగాల్ ప్రభుత్వంపై ప్రధాని మోదీ

- నరేంద్ర మోదీ బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- జడ్జీలకే రక్షణ లేదని వ్యాఖ్య
- తృణమూల్ పాలనను "జంగల్‌రాజ్"గా అభివర్ణన
- రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపణ
- ఘటనపై Supreme Court of India జోక్యం ప్రస్తావన
- మాల్దా ఘటనపై ఆందోళన వ్యక్తం



ఇంటర్నెట్ డెస్క్:
పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల న్యాయాధికారులను ఘెరావ్ చేసిన ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై మండిపడిన ఆయన.. ప్రభుత్వం 'మహా జంగల్‌రాజ్'గా మారిందన్నారు. కూచ్ బెహార్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జడ్జీలకే రక్షణ కల్పించలేకపోయిందని.. ఇక సాధారణ ప్రజలకు ఏం రక్షణ కల్పిస్తుందని విమర్శించారు.
"మాల్దాలో జరిగిన ఘటన తృణమూల్ కాంగ్రెస్ మహా జంగల్ రాజ్‌ను ప్రతిబింబిస్తోంది. ఏ రాజ్యాంగ వ్యవస్థ ప్రాముఖ్యతను టీఎంసీ ప్రభుత్వం గుర్తించదు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం దాడికి గురవుతోంది. ఇక్కడ పరిస్థితి ఎలా ఉందంటే.. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది" అని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఇలాంటి ప్రజలకు రక్షణ కల్పిస్తుందని ప్రభుత్వం బెంగాల్ నుంచి ఆశించలేమన్నారు.
మాల్దాలో ఇటీవల ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో పాల్గొన్న ఏడుగురు జడ్జీలను.. జాబితాలో పేర్లు గల్లంతైన కొందరు స్థానికులు ఘెరావ్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఎంఐఎం పార్టీకి చెందిన ఒక వ్యక్తిని బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు ఇదే ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ కూడా విచారణ చేపడుతోంది.

## రిసార్టులో దాడులు.. అరెస్టయిన వారిలో సినీనటుడు

ELITE ACTION GROUP FOR DRUG LAW ENFORCEMEN

హైదరాబాద్:
గోల్కొండ తారామతిలోని ఓ రిసార్టులో గత రాత్రి డ్రగ్స్ పార్టీ నిర్వహించగా పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఈగల్ టీమ్ ఓ ప్రకటన చేసింది. ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశామని తెలిపింది. తారామతిలో పోలీసులు, నార్కోటిక్స్ టీమ్స్‌తో సంయుక్త దాడులు నిర్వహించామని చెప్పింది. ఇంటర్నేషనల్ డీజే మోర్ దెన్ ఫ్రెండ్స్ పేరుతో పార్టీ నిర్వహించినట్లు వివరించింది. మట్టుత్తం 35 మందికి డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా, అందులో ఆరుగురికి పాజిటివ్ వచ్చిందని తెలిపింది. అరెస్టయిన వారిలో వ్యాపారులు, డీజే ప్లేయర్, మోడల్, బాలీవుడ్ నటుడు, సర్వర్ ఉన్నట్లు చెప్పింది.

## లచ్చమ్మ కుంట చెరువు..

# హైడ్రాకు హరీష్ సవాల్

- హరీష్ రావు భూ స్కాం ఆరోపణలు
- నాదర్‌గూల్ భూములపై వివాదం
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబంపై ఆరోపణ
- 7000 కోట్ల కుంభకోణం అంటూ వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు
- కేసు Supreme Court of India లో ఉంది
- HYDRAపై చర్యలేమీ లేవని విమర్శ
- లచ్చమ్మ కుంట ఆక్రమణపై సవాల్




2లో..

హైదరాబాద్:
భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా అని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీష్ రావు. నాదర్‌గూల్ భూముల ఆక్రమణ వెనుక మంత్రి పొంగులేటి సభ్యులే ఉన్నారని ఆరోపించారు. హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'దళితుల భూములను కాంగ్రెస్ భక్షించే ప్రయత్నం జరుగుతోంది. నాదర్‌గూల్ భూముల కుంభకోణం జరిగింది. పేదల భూముల్లోకి వారిని పోకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. నాదర్‌గూల్ భూముల కోసం చాలా ఏళ్లుగా పోరాటం జరుగుతుంది. ఈ భూమి తనదేనని రాజ్ బహదూర్ కోర్టులో పోరాటం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చడం జరిగింది. ప్రస్తుతం ఈ భూముల వ్యవహారం సుప్రీంకోర్టులో ఉంది.



## ఆ గ్రామాలను తెలంగాణలో కలపండి.. అమిత్ షాకు తుమ్మల లేఖ

హైదరాబాద్:
కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. భద్రాచలం పక్కనున్న 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని అందులో కోరారు. పాలనా సౌలభ్యం కోసం వీటిని భద్రాచలంలో కలపాలన్నారు. ఐదు గ్రామాలను కలిపితేనే గిరిజనుల సమస్యలు తొలగుతాయని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టేలా చూడాలని కోరారు.



## మాదాపూర్ లో స్కూటీని ఢీకొట్టి..

### 5 కిలోమీటర్లు లాక్కెళ్లిన డీసీఎం

మాదాపూర్ లో షాకింగ్ ఇన్సిడెంట్.. ఆదివారం రాత్రి డీసీఎం లారీ బీభత్సం సృష్టించింది. స్కూటీని ఢీకొట్టి దాదాపు ఐదు కిలోమీటర్లు లాక్కెళ్లింది. గమనించిన యువకులు డీసీఎం లారీని వెంబడించి జూబ్లిహిల్స్ దగ్గర అడ్డుకున్నారు. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్న న్న భార్యభర్తలు తీవ్రంగా గాయపడగా భార్య ప్రాణాలు కోల్పోయింది.

02



## ఫ్రిడ్జ్‌లో మంటలు.. ఇద్దరి మృతి

నిర్మల్:
నిర్మల్ జిల్లా కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. మహాలక్ష్మి వాడలోని ఓ ఇంట్లో ఫ్రిడ్జ్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విజయ్, మరో మహిళకు తీవ్రగాయాలు కాగా, వారిని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే ఫ్రిడ్జ్‌లో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు.

## BRSలోకి వెళ్లే ప్రసక్తే లేదు..

# పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల

- "పార్టీ మారే ప్రసక్తే లేదు" స్పష్టం
- పిచ్చి ప్రచారాలు ఆపాలని హెచ్చరిక
- BRS నుంచి అన్యాయంగా తొలగించారని వ్యాఖ్య
- అవమానాలు, ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శ
- కరీంనగర్ పోస్టర్లపై అసంతృప్తి



మిగతాది 2లో

## గిగ్ వర్కర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### - మంత్రి వివేక్ వెంకటస్వామి



2లో..

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్లాట్‌ఫాం ఆధారిత గిగ్ వర్కర్స్ చట్టం ఆమోదం పొందడంపై గిగ్ వర్కర్ల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఏప్రిల్ 5న ఆదివారం సోమాజిగూడలో మంత్రి వివేక్ వెంకటస్వామిని గిగ్ వర్కర్లు, వారి కుటుంబ సభ్యులు, సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. చారిత్రాత్మకమైన ఈ చట్టాన్ని తీసుకువచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ కు , మంత్రికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం ఏప్రిల్ 6, 2026

# మాదాపూర్ లో స్కూటీని ఢీకొట్టి..

## 5 కిలోమీటర్లు లాక్కెళ్లిన డీసీఎం

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే..
ఆదివారం (ఏప్రిల్ 5) రాత్రి మాదాపూర్ లో ఈ ప్రమాదం జరిగింది. అబ్దుల్ బాసిత్ ,అయేషా (22) అనే భార్యభర్తలు స్కూటీపై వెళ్తుండగా, వేగంగా వచ్చిన డీసీఎం లారీ వారిని బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాన్ని ఆపకుండా, స్కూటీని ముందు చక్రాల కిందనే దాదాపు 5 కిలోమీటర్ల మేర ఈడ్చుకుంటూ వెళ్ళింది. ఈ క్రమంలో దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. డీసీఎం కింద స్కూటీ ఇరుక్కుపోయి మంటలు వస్తున్నా డ్రైవర్ ఆపకపోవడంతో, స్థానిక యువకులు బైక్‌లపై వెంబడించి జూబ్లీహిల్స్ దగ్గర వాహనాన్ని అడ్డుకున్నారు. వెంటనే వాహన క్లీనర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించగా, డ్రైవర్ మాత్రం అక్కడి నుండి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన భార్యాభర్తలను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ భార్య అయేషా మృతిచెందింది. ఆమె భర్త బాసిత్ చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

# లచ్చమ్మ కుంట చెరువు..

# హైడ్రాకు హరీష్ సవాల్

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌లో ఈ ల్యాండ్ ప్రభుత్వ భూమిగా పేర్కొంది. ఈ భూములను కాపాడాల్సిన బాధ్యత ఆర్డీవోది. దీనిపై అక్కడి రైతులు రెవెన్యూ అధికారులకి, హైడ్రా కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా ఎందుకు స్పందించడం లేదు. నాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన భూమిని రేవంత్ రెడ్డి లాకుంటున్నారు. స్వయంగా రెవెన్యూ మంత్రే ఈ భూముల ఆక్రమణ వెనుక ఉంటే అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భూములను ఆక్రమిస్తే ఎవర్ని వదలను అన్న సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈ భూములపై హైడ్రా ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు.
లచ్చమ్మ కుంట చెరువును అక్కడ పెద్దలు ఆక్రమిస్తుంటే హైడ్రా కమిషనర్ ఏం చేస్తున్నారు?. చెరువులను కాపాడుతా అనే హైడ్రాకు కళ్లు కనబడటం లేదా?. హైడ్రా కమిషనర్‌కి సవాల్ చేస్తున్నా. రేపు హైడ్రా కమిషనర్ రావాలి లేదా మా ఎమ్మెల్యేలతో నేనే వెళ్తాను. మరోవైపు 80 ఎకరాల గుట్టలు మాయం చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. ఈ నెల 7న ఈ భూములపై సుప్రీంకోర్టులో విచారణ ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వారంలోనే ఈ భూమి కోహినూర్‌కి చెందింది అని బోర్డు పెట్టారు. శిల్పా ఇన్‌ఫ్రా పొంగులేటి కుమారుడిది. ఈ భూముల వెనుక పొంగులేటి కుటుంబ సభ్యులే ఉన్నారు అంటూ' వ్యాఖ్యలు చేశారు.

# BRS లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

## పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల

మొదటిపేజీ తరువాయి

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎలాంటి తప్పు చేయకున్నా మెడలు పట్టి బయటకు గెంటేసిన బీఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ వెళ్తున్నానని పిచ్చి ప్రచారాలు చేస్తున్న వారికి చెబుతున్నా.. పార్టీలు మారే పరిస్థితి లేదు. పార్టీలు మారడం దుస్తులు మార్చినంత సులభం కాదు. నన్ను ఎన్నో అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలంతో వ్యక్తిగతంగానూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడేమో ఈటల పార్టీ మారుతున్నారని కరీంనగర్‌లో కొందరు పోస్టర్లు వేయడం.. ఆరోపణలు చేయడం నన్ను బాధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలు మారే పరిస్థితి రాదు" అని పేర్కొన్నారు.

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గిగ్ & ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సలాహుద్దీన్ నాయకత్వంలో వచ్చిన ఈ బృందం.. మంత్రిని ఘనంగా సన్మానించింది. ఈ చట్టం వల్ల లక్షలాది మంది డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాలకు సామాజిక భద్రత కలుగుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేసి, ప్రతి కార్మికుడికి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

# అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు

## సకాలంలో పూర్తి చేయకపోతే ఆలోచిస్తాం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశంపై మరోసారి చర్చనీయాంశంగా మారేలా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై తీర్మానం చేసినంత మాత్రాన అది శాశ్వతం కాదని, అసలు నిర్మాణం పూర్తి కావడం ద్వారానే రాజధాని స్థిరపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి మాకు ప్రయారిటీ కాదు. అది మాకు శాసన రాజధాని మాత్రమే. అలాంటప్పుడు మేమెందుకు రూ.లక్షా పదివేల కోట్లు ఖర్చు చేస్తాం? అమరావతి పనులు వేగంగా పూర్తి చేయాలి. సీఎం చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తాం అని బొత్స అన్నారు. రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అమరావతి అంశం చుట్టూనే ప్రభుత్వం, మీడియా తిరుగుతోందని బొత్స విమర్శించారు. ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి ఒకే అంశంపై దృష్టి సారించడం దురదృష్టకరమని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మామిడి పండ్లలో కూడా కల్తీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం విషయానికి వస్తే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో కేవలం 5 శాతం పనులే పూర్తయ్యాయని బొత్స పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిపోయినా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు అమరావతిపై ఎంత ఖర్చు చేశారు, ఎంత ఫిజికల్‌గా పనులు జరిగాయి, ఎంత మొత్తాన్ని అడ్వాన్స్‌లుగా ఇచ్చారు అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణ వ్యయం మొదట లక్ష 16 వేల కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు అది రెండు లక్షల కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. నిర్మాణ వ్యయాల్లో భారీ పెరుగుదలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలను పూర్తి చేసి ఎందుకు కేటాయింపులు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ, పార్లమెంట్‌లో అమరావతిపై చూపిన శ్రద్ధను ప్రత్యేక హోదా సాధనపై ఎందుకు చూపలేదని ప్రశ్నించారు బొత్స. ప్రత్యేక హోదా వస్తే ముంబై స్థాయి నగరాలు, అనేక అభివృద్ధి కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పడే అవకాశముందని అన్నారు. అమరావతిని ఆపేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసిన బొత్స, ప్రభుత్వం ముందుగా నిర్మాణ పనులను పూర్తి చేసి తరువాతే ప్రకటనలు చేయాలని సూచించారు. కేవలం పేర్లు పెట్టడం లేదా ప్రకటనలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం కాదని విమర్శించారు. మొత్తంగా అమరావతి అంశంలో రాజకీయ విమర్శలు ముదురుతున్న నేపథ్యంలో, బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది.

# అమరావతి పేరుతో ప్రజలపై భారం

# భారం కాకూడదన్నదే జగన్ ఆలోచన

**– చంద్రబాబు పదేపదే అబద్దాలతో మోసం**
**– వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**

అమరావతిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు పదేపదే చెప్పిన అబద్దాలే చెబుతున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని అంశంపై తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వికేంద్రీకరణను మూడు ముక్కలాట అని ఎగతాళి చేశారు. ఇన్నాళ్లు అమరావతికి చట్టబద్ధత లేదా? ఇప్పటికే రాష్ట్రంపై చంద్రబాబు మోయలేని భారం మోపారు. అమరావతిని పూనకం వచ్చినట్లు రీస్టార్ట్ చేశారు. రాజధానిని పేకముక్కలతో పోల్చి వెటకారాలాడారు. ప్రజలపై భారంలేని గ్రోత్ ఇంజిన్ కావాలన్నది జగన్ ప్రతిపాదన. రాజధాని గురించి తొలుత ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వ భూమి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నది అప్పుడు ఆయన ఆలోచన. దీనికోసం చేసే ప్రయత్నం ప్రభుత్వం మీద బరువు కాకూడదన్నది జగన్ ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నచోట రాజధాని పెట్టమన్నారు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రాజధాని ప్రాంతంలో దారుణమైన దోపిడీ, అవినీతి జరిగింది' అన్నారు. మా ప్రభుత్వంలో ఆ వ్యవహారాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేయడం అన్నది చంద్రబాబుకు అలవాటు. ఎన్ని విధాల పిండుకుని సంపాదించాలో చంద్రబాబుకు తెలుసు. అవసరంలేని, ఎక్కడాలేని రేట్లు పెట్టి, అందమైన పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి, దోపిడీ చేస్తున్నారు. మోటారు పెట్టి నీటిని తోడినట్టు, ప్రజల సొమ్మును రాజధాని పేరుమీద లాగేస్తున్నారు' అని అన్నారు. ఏపీలో చంద్రబాబు పట్టించుకోని సిటీలు ఎన్నో ఉన్నాయి. పార్లమెంట్ సాక్షిగా రేణుకా చౌదరి కమ్మరావతి అన్నారు. అమరావతిపై కుల ముద్ర వేయబోయారు. రేణుకాచౌదరి వ్యాఖ్యలను టీడీపీ ఎంపీలు ఎందుకు ఖండించలేదు. రేణుకా చౌదరి అన్న మాటలకు నారా లోకేష్ చప్పట్లు కొట్టారు. రాజధాని నిర్మాణ ఖర్చు ప్రజల మీద పడకూడదన్నదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. రాజధాని ప్రాంతంలో చంద్రబాబు సొంత ఇల్లు కట్టుకోలేదు. వైఎస్ జగన్ ఇల్లు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇక్కడే కట్టుకున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోపిడీ కోసమే అమరావతిని వాడుకుంటున్నాని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'మేము అమరావతిపై కులముద్ర వేయలేదు. రూ.2 లక్షల కోట్ల అప్పులతో సాధ్యంకాని అమరావతిపై... సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు. మట్టి, నీళ్లు ఇచ్చి నెత్తిమీద చేయిపెట్టారని ప్రధాని మోదీని చంద్రబాబే అన్నారు. అమరావతికి కులం రంగును పులిమింది చంద్రబాబే. అమరావతిలో అవినీతిని మేం ప్రశ్నిస్తున్నాం. నేలమీద నిలబడి ఆలోచించాలని జగన్ సలహా ఇచ్చారు. అది చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. పార్లమెంటు అధికారాలు, చట్టాల తయారీ మీద చంద్రబాబువి అవగాహనలేని మాటలు. ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా ఆయన ఎలా పనిచేశారో కూడా అర్థం కావడంలేదు' అని చెప్పారు. అమరావతి బాండ్లను తన ఘనతగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'అప్పట్లో 8 శాతం వడ్డీకి రుణాలు వస్తుంటే, చంద్రబాబు 10.3 శాతం వడ్డీకి తెచ్చారు. దీన్ని కూడా ఘనంగా చెప్పుకోవడానికి సిగ్గుచేటు కాదా? అప్పు భరించేది, చెల్లించాల్సింది ప్రజలే. అమరావతి ప్రజలు కూడా ఈ అప్పులు భారాన్ని మోయాలి. అమరావతి ఇప్పట్లో కాదని చంద్రబాబే చెప్తున్నారు. 2043 అని చెప్తున్నారంటే దాని అర్థం అదే. అప్పటి వరకూ అమరావతి పేరుతో దోపిడీ చేయాలన్నది చంద్రబాబు ఎ÷-లాన్. తన అవినీతిని అందమైన కథల ద్వారా ప్రజలకు కన్వెన్స్ చేయాలనుకుంటున్నారు. తన దోపిడీ, అవినీతి కోసమే అమరావతిని చంద్రబాబుగా రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఎన్ని కాంట్రాక్టులు అయితే, అంత డబ్బు సంపాదించవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. చంద్రబాబు అబద్దాలకు ఆణిముత్యం. చంద్రబాబు చెప్తున్నదానికీ, జగన్ చెప్తున్నదానికీ మధ్య వ్యత్యాసాన్ని, నిజానిజాలపై ప్రజలు ఆలోచన చేయాలి. జగన్ చెప్పిన దాంట్లో వాస్తవికతను కనిపిస్తుంది. చంద్రబాబు ప్రణాళికతో అసలు రాజధాని వస్తుందా?' అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చే నగరం, సజీవనగరంగా, అప్పుల భారం లేని విధంగా, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా అమరావతి ఎప్పుడు మారుతుంది? ఈ తరహా నగరం ఇప్పుడు కాదని చంద్రబాబే చెప్తున్నారు. ప్రభుత్వం చేసే అప్పుల ద్వారా రాజధాని కడితే ప్రభుత్వానికి ట్యాక్స్‌లు వస్తాయని అసంబద్ధమైన వాదనలు చేస్తున్నారు. అప్పుల ద్వారా నిర్మాణాలు, పైగా కంపెనీలకు జీఎస్టీ రాయితీలు. రూపాయి ఖర్చు చేసి, 10 పైసలు ఆదాయాన్ని, ఆదాయం అంటారా? అని అన్నారు. ఆ పది పైసలు కూడా కాంట్రాక్టర్లకు రాయితీలకు పోతుంది. అసలు చంద్రబాబు ఏ ఎకనామిక్స్ చదివాడో అర్థం కావడంలేదు. ఇంతచేసి చంద్రబాబు కట్టేది 7 బిల్డింగులు. అమరావతిలో 99 పైసలకు ఎందుకు భూములు ఇవ్వడంలేదు? అమరావతిలో ప్రభుత్వానికి వచ్చే భూములు ఎప్పుడు అమ్ముతారు? హైదరాబాద్‌లో ఉన్నంత రేటు రావడానికి ఎంత సమయం పడుతుంది? చంద్రబాబువి ప్రజలను మోసం చేసే మాటలే' అని అన్నారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

# ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# బిఆర్ నాయుడికి వ్యతిరేకంగా వైసిపి నిరసనలు

## ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణ

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నిరసనలు చేపట్టింది. వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నేతలు.. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ నిరసనలు చేపట్టారు. బీఆర్ నాయుడు రాసలీలలు వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోకపోవటంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ బీఆర్ నాయుడిని వెనకేసుకువస్తున్న చంద్రబాబు తీరుపై మండిపడ్డారు. ప్రపంచవ్యాప్త హిందూ భక్తులు, నెటిజన్ల విమర్శలను కూడా చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ మండిపడుతోంది. పులివెందులలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో 101 టెంకాయలు కొట్టి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నాడని ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు.
బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టీటీడీ పవిత్రతను కాపాడాలని వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్ చేశారు. ఈ నిరసన మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నాయి. అనంతపురంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నేతలు ఆందోళన నిర్వహించారు. అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్లకార్డులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ మండిపడ్డారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని వెంటేశ్వరస్వామి వారి ఆలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించాయి. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రమణకుమారి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మాచవరం దాసాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడిని టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని వైఎస్సార్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు. పూజల్లో మాజీ ఎమ్మెల్యే, మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. బీఆర్ నాయుడిని టీడీడీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు ప్లకార్డులు ప్రదర్శించారు. టీటీడీ పవిత్రతను కాపాడాలంటూ నినాదాలు చేశారు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి

## మంత్రి కొల్లు రవీంద్ర హామీ

వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేసి తీరుతామని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మత్స్యకారుల జీవితాలు బాగుపడకుండా వైసీపీ కుట్రలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ నేతలు ఏం చేసినా సరే ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తి చేస్తామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ మోహన్ రెడ్డి వరకూ మత్స్యకారుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. నాడు తీరప్రాంత భూములను వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాల్పులు జరిపి మరీ బలవంతంగా లాక్కుంటే.. జీవో 217తో జగన్ మత్స్యకారుల పొట్టకొట్టాడని మంత్రి కొల్లు ఆరోపించారు. తాజాగా పెట్టుబడుల్ని అడ్డుకుంటూ మత్స్యకారుల మధ్య చిచ్చుపెట్టేలా వైసీపీ కుయుక్తులు పన్నుతోందని మండిపడ్డారు. పరిశ్రమలు వచ్చి తీరప్రాంత ప్రజలు బాగుపడటం చూడలేమన్నట్లు ఆ పార్టీ నేతల తీరు ఉందని మంత్రి ఆగ్రహించారు. పొరుగు రాష్ట్రాల బోట్లను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు కృషి చేస్తుంటే.. కుట్రపూరితంగా మత్స్యకారులను రెచ్చగొట్టే పనిలో ఆ పార్టీ ఉందని నిప్పులు చెరిగారు. ఏపీలోని మత్స్యకారుల కోసం ఎలాంటి సాయం చేసేందుకైనా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి కొల్లు హామీ ఇచ్చారు.

# మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

**ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి**

మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామాసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేంపేటలో హిందూ సమ్మేళనం



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి




- రాష్ట్రీయ స్వయంసేవక సంఘ జగిత్యాల జిల్లా సంఘచాలకు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి గారు



- గ్రామంలో శోభా యాత్రలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమం

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వేంపేట స్థానిక రామాలయంలో హిందూ సమ్మేళనము నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్రీయ సేవికాసమితి జిల్లా సంపర్క్ ప్రముఖ్ శ్రీమతి కవోష్ణ గారు, వేంపేట సర్పంచ్ గోరువంతుల ప్రవీణ్ తో పాటు గ్రామ పెద్దలు , కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి , గాజంగి రాజ మల్లయ్య నల్ల రవీందర్ రెడ్డి దొంగిసరం లచ్చయ్య గాజంగి జయకృష్ణ, దొనకంటి రఘురాం, వేములవాడ రాజ్ కుమార్, అల్లూరి మహేందర్ రెడ్డి, కడెం హేమలత మరియు గ్రామ ప్రజలు స్వయంసేవకులు పాల్గొన్నారు. మనదేశంలో మనం కులాలవారీగా విడిపోవడం వల్ల మన సమాజం బలహీన పడుతున్నది, మన ధర్మాన్ని మనం కాపాడుకోవడానికి కొరకు ప్రతి హిందూ సోదరులు సోదరీమణులు సంఘటితం కావలసిన రోజు ఆసన్నమైంది అని కవోషణ గారు అన్నారు. మన సమాజాన్ని బలహీనపరిచి మన ధర్మాన్ని మన సనాతన సాంప్రదాయాన్ని నష్టం చేసే కుట్రలు జరుగుచున్నవి కావున అటువంటి దుష్టశక్తుల పట్ల ఐక్యంగా ఉండవలసిన రోజు ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరిపై ఉంది అని తెలిపినారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ జగిత్యాల జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి గారు సమ్మేళనానికి మార్గదర్శనం చేశారు.

## మైనారిటీ హక్కుల పోరాట సమితి ఏర్పాటు

కరపత్రం ప్రతినిధి వరంగల్, ఏప్రిల్ 5





వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి నోబుల్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర నాయకత్వం సాన్నిధ్యంలో ఘనంగా ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొని సమితి లక్ష్యాలు, కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వహాబ్ సాహెబ్,రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మొహమ్మద్ వసీమ్ సాహెబ్,రాష్ట్ర కార్యదర్శి తాజుద్దీన్ సాహెబ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కరీం సాహెబ్ హాజరయ్యారు. హన్మకొండ జిల్లా కమిటీగా మొహిబుద్దీన్ అధ్యక్షుడిగా, షర్ఫుద్దీన్ లీగల్ సెల్ ఇన్‌చార్జ్‌గా, ఘుమ్నావలి ఉపాధ్యక్షుడిగా,బిలాల్ ప్రధాన కార్యదర్శిగా, డా.జాని కార్యదర్శిగా నియమితులయ్యారు. వరంగల్ జిల్లా కమిటీగా సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ సలహాదారుగా,మొహమ్మద్ హమీద్ షరీఫ్ అధ్యక్షుడిగా,అజ్మేర్ ఉపాధ్యక్షుడిగా,ఖాజా షర్ఫుద్దీన్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎం ఏ కె తన్‌వీర్, జుబేదా మేడం,నన్నే మియా,అక్బర్,రాజ్ మొహమ్మద్,గులామ్ హుస్సేన్,అలాగే కరీంనగర్,వికారాబాద్ జిల్లాల అధ్యక్షులు పాల్గొని సంఘానికి తమ మద్దతు ప్రకటించారు. సమావేశంలో “ఐక్యతే శక్తి” అనే సందేశాన్ని ప్రతిపాదిస్తూ,మైనారిటీల హక్కులు,సంక్షేమం,అభివృద్ధి కోసం ఐక్యంగా, శాంతియుతంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఎన్నికల సమయం రాగానే కాజీపేటపై కపట ప్రేమ

- 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ–సయ్యద్ రజాలి

కరపత్రం ప్రతినిధి ఏప్రిల్ 5

కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కాజీపేట ప్రాంతంపై మళ్లీ కపట ప్రేమ చూపుతున్నారని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ–సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ అంశాలను ప్రస్తావించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం, రైల్వే డివిజన్ ఏర్పాటు కోసం మొట్టమొదటిగా పోరాటం చేసినది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో అప్పటి ఎంపీ సిరిసిల్ల రాజయ్య పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించారని, అలాగే రాష్ట్ర మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో భూసేకరణ కూడా చేపట్టినట్లు తెలిపారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం కాజీపేట, వరంగల్, హైదరాబాద్‌లోని డిఆర్ఎం కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకత్వంలో ఎన్నో ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. తెలంగాణలో 12 సంవత్సరాలు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పార్లమెంట్
లో బిఆర్ఎస్ ఎంపీలు ఎప్పుడైనా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం గళమెత్తారా అని నిలదీశారు. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరపడటంతోనే ఈ అంశాలను లేవనెత్తుతున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేని బిఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని పేర్కొన్నారు. ఒకసారి కాజిపేట్ బస్టాండ్ కోసం పోరాటం అంటారు.. మరోసారి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం అంటారు ఒకసారి కాజీపేట రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తా అంటారు.. మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు? ఎన్నికల అనగానే ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయాలు మొదలుపెడతారు దయచేసి మళ్లీ కాజీపేట ప్రజలకు మోసం చేయకండి ఎంపీల ఇళ్లలో ముట్టిస్తాం ఎమ్మెల్యే ఇంటిని ముట్టిస్తాం అని బెదిరిస్తే ఇక్కడ ఎవ్వరు భయపడరు. అసలు ఉద్యమాలకు పేరు కాంగ్రెస్ పార్టీ కాజీపేట ని రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలన్న అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని, ఈ విషయంపై మా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో గళం ఇప్పుతాము అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అయినా ఢిల్లీని ముట్టడించైనా కాజీపేట రైల్వే డివిజన్ ను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో రైల్వే వర్క్ షాప్ లో భూములు కోల్పోయిన రైతు కుటుంబంలో కచ్చితంగా ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని, స్థానిక యువకులకు తోడుగా అండగా కాంగ్రెస్ పార్టీ అండ ఉంటుందని స్పష్టం చేశారు. ఇక వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందన్నారు. కాళోజీ కళాక్షేత్రం, నయీమ్‌నగర్ నాలా, కాజీపేట ఫాతిమా బ్రిడ్జ్ వంటి పనులతో పాటు ప్రతి డివిజన్‌లో సీసీ రోడ్లు, విశాల రహదారులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు ఈ ప్రజా ప్రభుత్వంలో జరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాల్లోనే నియోజకవర్గం లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. 3500 ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్‌రూమ్ పథకం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, డ్వాక్రా మహిళలకు చేయూత వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని కార్పొరేటర్ విజయ్ శ్రీ–సయ్యద్ రజాలి పేర్కొన్నారు.




## కొలను మధుసూదన్ రెడ్డికి నివాళు లర్పించిన బిజెపి నేతలు రాంబాబు, ప్రసన్న-రాంప్రసాద్, నాయకులు

కరపత్రం ప్రతినిధి బ్యూరో, ఏప్రిల్ 5



బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి తండ్రి కొలను మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, 16వ డివిజన్ బిజెపి అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న–రాంప్రసాద్, నాయకులు ఆదివారం వారి నివాసానికి చేరుకొని, మధుసూదన్ రెడ్డికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బోసు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని వీడే ప్రసక్తే లేదు

## తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలి

- మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

కరపత్రం ప్రతినిధి బ్యూరో, ఏప్రిల్ 5



బీజేపీని విడిచి మరో పార్టీలోకి వెళ్లుతున్నానని కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. పార్టీ మారడం అనేది బట్టలు మార్చినంత ఈజీ కాదని, తాను అలాంటి చర్యలకు పాల్పడనని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు ఇలాంటి తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. గతంలో కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని బీఆర్ఎస్‌లో 25 ఏళ్లకు పైగా పనిచేశానని, ఆ పార్టీతో తనకు ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందేనన్నారు. తనను బర్తరఫ్ చేయడమే కాకుండా అనేక ఇబ్బందులకు గురిచేశారని, కోళ్ల ఫారాలు కూల్చడం, భూములను ఆక్రమించడం వంటి చర్యలు జరిగాయని ఆరోపించారు. తాను చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములను కూడా చెరబట్టారని విమర్శించారు. కొంతమంది తనపై అనవసర వ్యాఖ్యలు చేస్తూ, మళ్లీ బీఆర్ఎస్‌లో చేరతానని ప్రచారం చేస్తున్నారని, అలాంటి “పిచ్చి మాటలు” నమ్మవద్దని సూచించారు. ప్రజలు కూడా కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలపై పెద్ద ఎత్తున చర్చిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ని ప్రస్తుత ప్రభుత్వంపై కూడా తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రభుత్వం మీడియాను మేనేజ్ చేస్తూ, ప్రజలను దారి మళ్లిస్తున్నదని ఆరోపించారు. అబద్ధాల పునాదుల మీదే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని, అదే విధంగా పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తాను పదవుల కోసం రాజకీయాలు చేయనని, గతంలో ఇతర పార్టీల నుంచి ఆహ్వానాలు వచ్చినప్పటికీ కమిట్మెంట్‌తో ఉద్యమంలో కొనసాగానని తెలిపారు. కాంగ్రెస్ లో చేరితే మంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ తాను అలాంటి పదవులను ఆశించలేదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో జరిగే ఎన్నికల కోసం సర్వేలు నిర్వహిస్తున్నామని, గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. పార్టీ గెలుపు కోసం ఎవరికైతే అవకాశాలు ఉన్నాయో వారికి టికెట్లు ఇవ్వాలని భావిస్తున్నామని స్పష్టం చేశారు. తన పార్లమెంట్ పరిధిలో సమస్యలపై తాను పూర్తి అవగాహనతో పనిచేస్తానని, అవసరమైతే ప్రధానమంత్రికి కూడా లేఖలు రాస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని నరేంద్ర మోదీ కూడా చెప్పారని గుర్తుచేశారు. హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానికులు పిలిస్తే తాను వెళ్లి నాయకత్వం వహిస్తానని తెలిపారు. గతంలో చేసిన అవినీతి ఆరోపణలపై ఇప్పటి ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసం, ధర్మం మీదే తాను నడుస్తానని, సోషల్ మీడియా ప్రచారాలను నమ్మబోనని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## బాబు జగ్జీవన్ రావుకు మేడ్చల్ లో ఘన నివాళులు

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి



బాబు జగ్జీవన్ రావుకు మేడ్చల్ లో ఘన నివాళులు

మేడ్చల్ డివిజన్ లో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, మేడ్చల్ మున్సిపల్ ఐఎన్టియుసి అధ్యక్షుడు ఎర్ర విజయరావ్, ఎమ్మార్పీఎస్ నాయకులు శివ, రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు బాబు జగ్జీవన్ రావు సేవలను స్మరించుకొని, సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

కరపత్రం ప్రతినిధి బ్యూరో, ఏప్రిల్ 5





హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో విశిష్ట పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దళిత వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల వల్లనే తాను దళిత బిడ్డగా పార్లమెంట్ స్థాయికి ఎదగగలిగానని పేర్కొన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యా రంగంలో ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, దళిత మేధావులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎస్సీ వర్గాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వచ్చే ఏడాదిలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి



మేడ్చల్ డివిజన్‌లో అధికారులు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి గ్రంథాలయం వరకు వెళ్లే ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పైకి చొచ్చుకుని నిర్మించిన షెడ్లు, దుకాణాలను శనివారం కూల్చివేశారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా మారిన ఈ నిర్మాణాలను తొలగించడం ద్వారా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగి, ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# దుర్గ భవాని ప్లేయ ష్ బ్రిక్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 5**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మండుతున్న ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఈ సమయంలో, మానవత్వానికి ప్రతీకగా నిలిచే ఓ గొప్ప సేవా కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంటోంది. వేసవికాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రహదారులపై నడిచే ప్రయాణికులు, కూలీలు, కార్మికులు, వృద్ధులు, విద్యార్థులు దాహార్తిని తీర్చేందుకు దుర్గా భవాని ఫ్లైయాష్ బ్రిక్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఘనంగా ప్రారంభించబడింది.

ఈ చలివేంద్రంలో శుభ్రమైన తాగునీటిని చల్లగా ఉంచేందుకు ప్రత్యేకంగా మట్టి రంజాన్లను ఏర్పాటు చేసి, సహజ సిద్ధంగా నీరు చల్లగా ఉండేలా చూసుకోవడం విశేషం. మండుతున్న ఎండల్లో గంటల తరబడి ప్రయాణించే వారికి ఇది ఒక వరంగా మారింది. దాహంతో అలమటిస్తున్న వారికి ఒక్క గ్లాస్ చల్లని నీరు అందించడం ద్వారా నిర్వాహకులు నిజమైన సేవా భావాన్ని చాటారు.

ఈ కార్యక్రమంలో ఐరా ఫౌండేషన్ కీలక పాత్ర పోషించగా, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి విష్ణువర్ధన్, కొలుగూరి



సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “వేసవిలో చల్లని తాగునీరు అందించడం కన్నా గొప్ప దానం లేదని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని” అన్నారు.

ఈ కార్యక్రమంలోరాము, కడెం ఉపేందర్, కడెం సురేష్ తదితరులు తమ వంతు సహకారం అందిస్తూ, ప్రజల కోసం ముందుకు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సంకల్పం వ్యక్తం చేశారు.

స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకుంటూ నిర్వాహకులపై కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు. “ఇలాంటి వేడి సమయంలో చల్లని నీరు అందించడం నిజంగా గొప్ప సేవ” అని పలువురు అభిప్రాయపడ్డారు.

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల ప్రభావం నేపథ్యంలో ఇలాంటి చలివేంద్రాలు అత్యంత అవసరంగా మారాయి. కేవలం ఒక ప్రాంతంలో మాత్రమే కాకుండా, పట్టణం అంతటా ఇలాంటి సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తే మరింత మంది ప్రజలకు ఉపయోగపడుతుందని స్థానికులు కోరుతున్నారు.

సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన దుర్గా భవాని ఫ్లైయాష్ బ్రిక్స్, ఐరా ఫౌండేషన్ మరియు దాతల సేవా తపనకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నారు. మండుతున్న ఎండల్లో చల్లని నీరు అందిస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన ఈ చలివేంద్రం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# వెల్దుర్తి మండల కేంద్రంలోని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్న బి ఆర్ ఎస్ పార్టీనాయకులు కార్యకర్తలు

- బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 5**
మెదక్ జిల్లా వెల్దుర్తిమండల కేంద్రంలోని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటసునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల మాజీ సర్పంచులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జన్మ దిన వేడుకలను వెల్దుర్తి మండల కేంద్రంలో ఎంతో ఘనంగా జరుపుకున్నామని బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల మాజీ సర్పంచులు ప్రస్తుత పరిపాలన సాగిస్తున్న బిఆర్ఎస్ సర్పంచులు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి జన్మ దిన శుభ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందంగా ఆమె జన్మదిన శుభాకాంక్షలు జరుపుకోవడం జరిగిందని ఇలాంటి జన్మదిన రోజులను ఎన్నో జరుపుకోవాలని ప్రజల శ్రేయస్సు కోసమే తాను రాజకీయం లోకి రావడం జరిగిందని తన భర్త లక్ష్మారెడ్డి ఆశయాల అనుకూలంగానే ఆమె రాజకీయం లోకి రావడం జరిగిందని ఆమె గతంలో మంత్రి పదవులు చేసినటువంటి సందర్భంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎన్నో అభివృద్ధి



పనులను చేసినటువంటి ఘనత ఆమెకే ఉందని గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవడంతో నరసాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే తాను బిఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగిందని నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు తన అభిప్రాయ చేస్తని భావంతోనే తాను తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ నుండి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అవకాశం ఇవ్వడంతో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు వారి గెలుపు కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో తాను ఎటువంటి అభివృద్ధి పనులు చేయాలని ఉద్దేశంతోనే తాను ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీకి పదును పెట్టిన కత్తిలా అసెంబ్లీలో ప్రస్తావించడం జరుగుతుందని వారు తెలియజేశారు వాకిట సునీత లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులం ఆదివారం నాడు ఆమె జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషకరమని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మెదక్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ వెల్దుర్తి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జలాల్పూర్ కిట్టు రమేష్ చందర్ గుప్తా రమేష్ గుప్తా పడిగ నరసింహులు మాజీ ఎంపీటీసీ జగ్గా అశోక్ గౌడ్ వెల్దుర్తి మాజీ సర్పంచ్ వెన్నవరం మోహన్ రెడ్డి శాకారం శ్రీనివాస్ గౌడ్ బస్వాపూర్ ఉప సర్పంచ్ మల్లేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేన్నవరం శ్రీనివాస్ రెడ్డి నెల్లూరు గ్రామ సర్పంచ్ రంగారెడ్డి పలు గ్రామాల సర్పంచులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాబ్ మేళాలో జాబులే జాబులు...!!!

- అరగంట లోనే నిరుద్యోగ దారులకు ఉద్యోగ నీయాక పత్రాలను అందజేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి
- కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న యువతీ యువకులు
- జాబ్ మేళా కార్యక్రమం రానున్న రోజుల్లో కూడా సజావుగా నిర్వహించాలని కోరిన యువత

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ఏప్రిల్ 5**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పట్టణంలో నిర్వహించిన జాబ్ మేళా ప్రారంభమైన అరగంటలోనే అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్న నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా ఒక మంచి అవకాశంగా నిలిచింది. కార్యక్రమం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులైన అభ్యర్థులకు వెంటనే ఉద్యోగ పత్రాలు అందజేయడం ఎంతో విశేష మనీ ఆయన అన్నారు ఈ సందర్భంగా యువత రాజన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి



కార్యక్రమాలు యువతి యువకులకు ఉపయోగపడే విధంగా వారు నిర్వహించాలని కోరారు. నిరుద్యోగులకు ఆపద్బాంధవుడు గా నిలిచిన ఆయనకు ఆ భగవంతుడు ఎల్లవేళలా రాజకీయ పరంగా మునుముందు ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాసాయి పేట మండల కేంద్రంలో జన్మించి నా ఆయననర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగుల మన్ననలు ఉండ మీ కాకుండా వారు మునుముందు ఎన్నో ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల అండదండలతో ఆయన రాజకీయ పరంగా ఎదిగే విధంగానే ఉండాలని సకల దేవతలను కోరుకుంటున్నామని నిరుద్యోగ యువత తెలియజేశారు నేటి సమాజంలో ఉద్యోగం కోసం వెళ్లి నా వ్యక్తి ఉద్యోగం రాకుంటే ఉరి పెట్టుకునేటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని యువతకు నేను ఉన్నాను అంటూ ముందుకు వచ్చి జాబు మేళా ద్వారా నిరుద్యోగుల నిరాశలను కడ తీర్చిన ఘనుడు ఇప్పటివరకు రాజకీయ చరిత్రలో ఇలాంటి జాబు మేళ కార్యక్రమం జరగలేదని ఒకవేళ జరిగిన కూడా వెనువెంటనే ఉద్యోగాల పత్రాలను అందజేయడం భారతదేశంలోనే పథకం కావచ్చునని జాబు అయిన ద్వారా ఉద్యోగం పొందిన యువతి యువకులు తెలియజేశారు తాను మునుముందు జాబు మేళ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇప్పించే ప్రయత్నంలోనే ఉండాలని ఇలాంటి కార్యక్రమాన్ని మధ్యలోనే మభ్య పెట్టకుండా మునుముందు కూడా నర్సాపూర్ నియోజకవర్గంలో ఎంతోమంది ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు అలవాటు పడి కుటుంబ భారాన్ని పట్టించుకోకుండా కుటుంబంలోని ఎన్నో తగాదాలతో తమ ప్రాణాలను కూడా కోల్పోయినటువంటి నిరుద్యోగ యువకులు యువకులు కూడా ఉన్నారని అలాంటి అసంఘటిత పరిమాణాలకు తావు ఇవ్వకుండా తాను ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని యువత యువకులను కోరుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నిరుద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు

# 15 ఏళ్ల నాటి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**– వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో 2011లో జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడు కొండపల్లి బుచ్చయ్యను పట్టణ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, 2011లో తన భార్య కొండపల్లి జమునను దారుణంగా హత్య చేసిన కేసులో బుచ్చయ్యపై కేసు నమోదు కాగా, అనంతరం కోర్టు అతనికి శిక్ష విధించింది. శిక్ష అనంతరం బుచ్చయ్య పరారీలో ఉండటంతో, కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి



పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఈ క్రమంలో ప్రజ్ఞాపూర్ వద్ద ఎస్సై రామ్మోహన్, కానిస్టేబుళ్లు గోపాల్, ఇమ్రాన్ కలిసి నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని సీఐ వీరప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎల్లా గౌడ్ ఉన్నారు.

## చారుధాం యాత్రా చరిత్ర గ్రంథం ఆవిష్కరణ

**– దేశభక్తి, భారతీయ సంస్కృతి, జాతీయతాంశాలపై రచయితలు, కవులు పుస్తకాలు రాయాలి**
**– డా. సబ్బని లక్ష్మీనారాయణ**



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 5**
దేశభక్తి, మన దేశ సంస్కృతి పరిరక్షణ, జాతీయతా, ఐక్యతలని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశభక్తి, జాతీయాంశాలపై కవులు, రచయితలు తగినంతగా స్పందించి రచనలు చేయాలని మంత్రి బండి సంజయ్ పిలుపు నిచ్చారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో ప్రగతి పథంలో ఉందని అన్నారు. ప్రముఖ కవి డా. సబ్బని లక్ష్మీనారాయణ రాసిన చారుధాం యాత్ర అన్న యాత్రా చారిత్రక కథనాల గ్రంథాన్ని మంత్రి తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం కరీంనగర్ లోని తమ స్వగృహంలో ఈ పరిశోధక గ్రంథాన్ని మంత్రి ఆవిష్కరిస్తూ, దేశంలోని వివిధ ప్రాంతాలను, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రచయితలు, కవులు పర్యటించి, జాతీయ సంస్కృతి అధ్యయనాలపై చక్కటి రచనలు చేయాలని పిలుపు నిచ్చారు. జాతీయతా, సంస్కృతులు, దేశభక్తి వంటి అంశాలే ప్రధాని మోదీ పరిపాలనకు దారిదీపాలని మంత్రి అభివర్ణించారు. ఉత్తరాఖండ్ లోని హిమాలయాల ఆధ్యాత్మిక క్లిష్టతర యాత్రలైన చారుధామ్ యాత్రా చరిత్రను స్వయంగా వెళ్ళి పరిశోధించి గ్రంథంగా అచ్చువేసిన ప్రముఖ రచయిత, పరిశోధకుడు డా.సబ్బని లక్ష్మీనారాయణను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. ఈ గ్రంథావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్, వాస్తు నిపుణులు కోల అన్నారెడ్డి, చరిత్రకారులు సంకేపల్లి నాగేంద్రశర్మ, సామాజిక సేవకులు ఉప్పల రామేశం, కవి వెలుమల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 05:**
గోదావరిఖని సంజయ్ నగర్ భస్తీ పెద్దలు బూడిద రమేష్, మారపల్లి రవి కుమార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో 11వ డివిజన్ ఐక్య వేదిక అధ్యక్షులు లంక సురేష్ పాల్గొని మాట్లాడారు. బాబు జగ్జీవన్ రావు 1908 సంవత్సరంలో జన్మించి ఎన్నో కుల వివక్ష ఎదుర్కొని చదువులో గొప్ప స్థానంలోకి ఎదిగిన వ్యక్తి అన్నారు. అంతేకాకుండా భారత దేశ ఉప ప్రధానిగా పనిచేశారని, ముఖ్యంగా కుల వ్యవస్థకీ వ్యతిరేకం పోరాడి సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అందరూ చదువులో ఎదగాలి అందరూ చదువుకోవాలని కోరుకునే ఎంతో మందికి తోడ్పాటు అందించే వ్యక్తిగా మన జాతిలో ఉండడం గర్వకరణం అని, అంతేకాకుండా రక్షణ శాఖ మంత్రిగా ఇండో పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి భారతదేశానికి గొప్ప విజయాలు తీసుకొచ్చారు. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. ఈ విధంగా మన జాతిలో నుండి ఒక గొప్ప వ్యక్తిగా ఎదగడం మనందరికీ చాలా గర్వకరణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు జీడి కుమార్, లంక సదానందం, మతంగి కనకరాజు, గడ్డం రమేష్, గంగారపు మల్లయ్య, అడ్డూరు రాములు, ప్రకాష్, ఓదెలు, బస్తి పెద్దలు పాల్గొన్నారు.



## దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం..

**– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 05:**



భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చిన తర్వాత ఆధునిక భారత నిర్మాణంలోనూ ఆయన స్ఫూర్తిదాయకమైన సేవలు అందించారని అన్నారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడి, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్ర వేశారని తెలిపారు. జగ్జీవన్ రామ్ జీవితాంతం బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. దేశ రక్షణ మంత్రిగా ఆయన వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనమందరం కలిసి పనిచేసి సమాజం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని, మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యూనిఫాం సేవల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,బాబూ జగ్జీవన్ రామ్ సాయుధ దళాలకు ప్రత్యేక గౌరవం ఇచ్చి దేశ రక్షణలో అందరినీ భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆదివారం హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌కు చెందిన జొన్నగాని రాజేష్ గౌడ్ --సరిత దంపతులు, వారి తండ్రి జొన్నగాని యాదగిరి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి నిధికి రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ ఏఈవో శ్రావణ్ కుమార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ అడ్వైజర్ ఆగమరావు, జూనియర్ అసిస్టెంట్ దీటి మమత తదితరులు పాల్గొన్నారు.